**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.05.04.2021.**

# ఎం.పి.టి.సి. మరియు జడ్.పి.టి.సి. ఎన్నికలకు విజయవాడ పోలీస్ శాఖ సమాయత్తం

**గ్రామ/వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు మరియు సచివాలయ కార్యదర్శులకు *దిశా నిర్దేశం చేసిన***

***......విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు......***

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు ది.08.04.2021వ తేదీన ఎం.పి.టి.సి. మరియు జడ్.పి.టి.సి. సంబంధించి జరుగనున్న ఎన్నికల సందర్భంగా ది.05.04.2021వ తేదీన సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్స్‌లో గ్రామ/వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు, సచివాలయ కార్యదర్శులకు బందోబస్తు నియామక కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్, గారు మాట్లాడుతూ.... విజయవాడ నగర పోలీస్ కమీషనేట్ పరిధిలో గతంలో రెండు విడతలుగా జరిగిన పంచాయతీ మరియు పురపాలక & నగరపాలక ఎన్నికలలో మహిళా పోలీసు సిబ్బందితో పాటు గ్రామ/వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు, సచివాలయ కార్యదర్శులు కూడా అంకిత భావంతో సమర్ధవంతంగా విధులు నిర్వహించారని, అలాగే 08వ తేదీన విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధిలో జరిగే ఎం.పి.టి.సి. మరియు జడ్.పి.టి.సి. ఎన్నికలకు కూడా మరో సవాలుగా పరిగణిస్తూ, ఎన్నికలకు వ్యూహాత్మకంగా బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. బందోబస్తు విధులు నిర్వహించే సిబ్బందికి పోలీస్ కమీషనర్ గారు అవగాహన కలిగిస్తూ, క్యూలైన్లలో వచ్చే వారిని గమనించి ఎన్నికల సంఘం తెలియజేసిన నిషేధిత వస్తువులు పోలింగ్ కేంద్రంలోనికి అనుమతించరాదని, ఓటర్ల గుర్తింపు కార్డులు క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించాలన్నారు.

పోలింగ్ స్టేషన్‌కు 100 మీటర్ల దూరం వరకు జనం గుమిగూడకుండా చూసుకుంటూ 144వ సెక్షన్ సి.ఆర్.పి.సి. అమలులో ఉన్న విషయం తెలియజేయాలని, పోలింగ్ కేంద్రం వద్ద ఏవైనా అలజడులు, అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే స్పందించి సంబంధిత పోలీస్ మొబైల్ పార్టీ వారికి మరియు ఎస్.హెచ్.ఓ. గారికి తెలియజేయాలన్నారు. విధులు నిర్వహించే సమయంలో రాజకీయ పార్టీల గురించి గానీ, వ్యక్తుల గురించి గానీ ఎవరితోనూ వాదోపవాదాలకు తావులేకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించాలని, అక్కడ ఏదైనా సమస్య ఉత్పన్నమైనప్పుడు సందర్భాన్ని బట్టి, విచక్షణతో వాటిని పరిష్కరించాలని, పోలీసులు మరియు గ్రామ/వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు, సచివాలయ కార్యదర్శులు పరస్పరం సహకరించుకుంటూ బందోబస్తు విధులు నిర్వహించాలన్నారు.

ఈ కార్యక్రమంలో లా & ఆర్డర్-1 డి.సి.పి. శ్రీ వి.హర్షవర్ధనరాజు, అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి మేరీ ప్రశాంతి, విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఏ.డి.సి.పి.లు, ఏ.సి.పి.లు, ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్.ఐ.లు మరియు గ్రామ/వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

--xx--